# ఎక్కడికి మీ ప్రయాణం?

ఎక్కడికి మీ ప్రయాణం? అని ప్రయాణము చేయుచున్నవారిని అడిగితే వారు పోవలసిన స్థలము పేరు చెబుతారు. గమ్యస్థానం లేకుండా మనుష్యులు ప్రయాణము చేయరు. మనిషి మరణించిన తరువాత మనిషి ఆత్మ ఎక్కడికి వెళ్ళుతుంది? అన్న ప్రశ్నకు సమాధానము మనుష్యులు చెప్పలేరు. తన ఆత్మకు గమ్యస్థానము ఏదో తెలియకుండానే మనిషి తన జీవిత యాత్రను కొనసాగించుచున్నాడు.

యంత్రములలో ఒక యంత్రములాగా మనిషి జీవితము సాగిపోవుచున్నది. మనిషి జన్మిస్తున్నాడు, పెరుగుచున్నాడు, పెండ్లి చేసుకొనుచున్నాడు, తనలాంటి మనిషికి జన్మను ఇస్తున్నాడు. చివరికి ఈ లోకములో దేనికి, ఎవ్వరికీ సంబంధము లేకుండా మరణించుచున్నాడు. మరణము తరువాత మనిషి ఆత్మ ఎక్కడికి పోతుందో ఎవ్వరూ ఆలోచించుట లేదు.

ప్రతి మనిషి పాపమును వెంటబెట్టుకొని తన జీవిత యాత్రను కొనసాగించుచున్నాడు. మనిషి పాపములోనే మరణించితే అతని ఆత్మ నరకమునకు పోవలసి వుంటుందని పరిశుద్ధ గ్రంథమైన బైబిలు తెలుపుచున్నది. అంటే మనిషి యొక్క పాపపు జీవితయాత్రకు గమ్యస్థానము నరకమని తెలియుచున్నది.

### పాపపు కర్మ నుండి విడిపించబడుటకు మార్గము ఏమిటి?

పుణ్య కార్యములు చేస్తే పాపము పోతుందన్న మూఢనమ్మకము కొంతమందికి కలదు. అదే నిజమైతే అంతకన్నా అన్యాయం ఇంకేమి వుండదు. ఎందుకంటే ధనవంతులు అనేకమందిని మోసంచేసి, అన్యాయముగా జీవించి, అన్నదానము వంటి పుణ్యకార్యములు చేయగలరు. కాని డబ్బులేని బీదవారు ఏమి చేయగలరు? చేసిన పాపము పోవాలని చేసే మంచి కార్యములవలన తమ పాపములకు పరిహారము పొందలేరని పరిశుద్ధ గ్రంథమైన బైబిలు ఖచ్చితముగా తెలుపుచున్నది.

ఈ లోకములో మనిషి సౌకర్యముగా జీవించుటకు ఎన్నో వస్తువులను తయారుచేసినాడు. ఇంకనూ నూతన వస్తువులను తయారుచేయుటకు ఆలోచనచేయుచున్నాడు. కాని పాపమునుండి ఏ విధముగా విడుదల పొందాలి? అను విషయమును గురించి ఆలోచన చేయడము లేదు. అయితే మానవులను పాపము నుండి విడిపించి, మానవుల యొక్క గమ్యస్థానమును నరకము నుండి పరలోకమునకు మార్చుదానికి సృష్టికర్త అయిన దేవుడు ఈ లోకములో యేసు ప్రభువుగా జన్మించినాడు. ఆయన పరిశుద్ధముగా జన్మించి, పరిశుద్ధముగా జీవించి, సిలువలో పరిశుద్ధ రక్తమును చిందించి, మరణించి, తిరిగి లేచినాడు. ఈ సత్యమును నమ్మి యేసుప్రభువును ప్రార్థించినచో వారి పాపములు క్షమింపబడును. యేసుప్రభువు క్రైస్తవులకు మాత్రమే దేవుడు కాదు, ఆయన మానవులందరికి ప్రభువు. ప్రతి మనిషిని ప్రభువు ప్రేమించుచున్నారు.

### సాక్ష్యము

నా జీవితయాత్రకు గమ్యము ఏమిటో తెలియకుండా నేరస్థునిగా జీవించినాను. దుష్టశక్తుల చేత పీడింపబడి నేను చేసిన పాపములవలన అశాంతితో, ఆవేదనతో చావు భయముతో భయపడే వాడిని. అయితే యేసుప్రభువు గురించి విని, ప్రభువును ప్రార్థించి, నా పాపములకు, క్షమాపణ పొంది, సమాధానముతో జీవించుచున్నాను. ప్రియమైన చదువరీ! యేసు ప్రభువును నీవు ఈ విధముగా ప్రార్థించుము. ప్రభువు నీ పాపములను క్షమించి నీకు సమాధానము ఇచ్చును. నీ జీవితయాత్ర ముగిసిన తరువాత నిన్ను పరలోక గమ్యస్థానమునకు చేర్చును.

### బైబిలులోని ఈ వాగ్దానమును విశ్వసించుము

**"మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును." 1 యోహాను 1:9**

**ప్రార్థన** – "యేసు ప్రభువా! నా పాపమును క్షమించడానికి మీరు సిలువలో మరణించి తిరిగి లేచినారని నమ్ముచున్నాను. నా పాపములను క్షమించి నాకు శాంతినిమ్మని యేసు నామమున ప్రార్థించుచున్నాను తండ్రీ, ఆమేన్"

**ఆత్మీయ సహాయం కొరకు సంప్రదించండి.**

GALI GANGARAJU : 94400 46393
JESUSCHRISTISLORDOFALL@HOTMAIL.COM
WWW.THEBIBLEFOUNDATION.COM